

# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

గురువారం | 29 | ఫిబ్రవరి | 2024 | పేజీలు: 8


## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):మోతె మండలం జాతీయ రహదారిపై ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన సంఘటనలో ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా ఎస్.పి. రాహుల్ హేగ్డే తో కలసి పరామర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ..మిగతా 2లో

## మోతె మండల కేంద్రంలో

# ఘోర రోడ్డు ప్రమాదం

**కూలీల ఆటోను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు.. ఐదుగురు మృతి.... మరో ఏడుగురు తీవ్ర గాయాలు... ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.... ఆటోలో ప్రయాణిస్తున్న 12 మంది మిరుప కూలీలు.... మృతులు మునగాల మండలానికి చెందిన వారిగా గుర్తింపు...**







మోతె ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి): ఆటోను బస్సు ఢీకొని ఐదుగురు మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలోని జాతీయ రహదారి పై చోటు చేసుకుంది వివరాల్లోకెల్లగా స్థానిక ఎస్సై యాదవేందర్ రెడ్డి తెలిపిన ప్రకారం మునగాల మండలం విజయ రామపురం గ్రామానికి చెందిన కూలీలు మిరప తోట పని కోసం హుస్సేన్ బాద్ గ్రామానికి వస్తుండగా ఖమ్మం - సూర్యపేట జాతీయ రహదారిపై మోతె మండల కేంద్రలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ టీఎస్ జీరో ఫోర్ యు డి 23 23 నెంబర్ గల ఆర్టీసీ బస్సు ఆటోలు ఢీకొట్టడం తో ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఆటోలో ఉన్న 12 మంది లోముగ్గురు అక్కడికక్కడే మృతి చెందాగా మరో ఇద్దరు మార్గ మధ్యంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మిగిలిన ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి.అందులో ఇద్దరి విషమంగా ఉందని తెలుసుకొని అక్కడ నుంచి సూర్యాపేట ఏరియా దావాఖానకు క్షతగాత్రులను తరలించారు.మృతి చెందిన వారిలో కందుల నాగమ్మ (55) పోకల అనసూర్య(62) (రేపాల ) చెవుల నారాయణమ్మ (60) సూర్యపేట ఏరియా దావఖానలో ..మిగతా 2లో

## ప్రజా పోరాటాల యోధుడు కురిమిద్దె లింగయ్య



కురుమిద్దె లింగయ్య విగ్రహావిష్కరణ సభ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు

2

## నిమిషం నిబంధనతో పరీక్షకు దూరం..

### కంటతడి పెట్టిన విద్యార్థులు

హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి) :రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యార్థులు పరీక్ష రాశారు.అయితే ఒక్క నిమిషం నిబంధన కొందరు విద్యార్థులకు షాకిచ్చింది.హాలియా,హిల్ కాలని నాగార్జున సాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలకు హాలియా లో ముగ్గురు,సాగర్లో ఐదుగురు విద్యార్థులు పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాలు ఆలస్యంగా రావడంతో అధికారులు గేటు వద్దే నిలిపివేశారు. పరీక్ష రాసే అవకాశం కోల్పోవడంతో విద్యార్థులు కంటతడి పెట్టుకుంటు నిరాశగా వెనుతిరిగారు.కాగా పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా ఇంటర్ బోర్డు కట్టు దిట్టమైన ఏర్పాటు చేసింది. కళాశాలల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీసులు తెలిపారు.







## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

మొదటి పేజీ తరువాయి...

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జరిగిన ప్రమాదంలో నలుగురు చనిపోగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా హైద్రాబాద్ కి మెరుగైన వైద్యం కోసం పంపించడం జరిగిందని మరో ఆరుగురికి ఏరియా ఆస్పత్రి నందు చికిత్స పొందుతున్నారని తెలిపారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవాలందలని అందుతున్న వైద్య సేవలు,వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజా పోరాటాల యోధుడు కురిమిద్దె లింగయ్య

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి) : ప్రజా పోరాటాల యోధుడు కామ్రేడ్ కొరిమిద్దె లింగయ్య ఆశయాలను కొనసాగిద్దామని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం కోతులాపురం గ్రామంలో కురిమిద్దె లింగయ్య ప్రధమ వర్ధంతి సందర్భంగా బుధవారం రాత్రి ఆయన స్తూపం, విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సాగు, తాగునీటి కోసం ప్రజా ఉద్యమాలను బలంగా నిర్మించిన నాయకుడు కొరిమిద్దె లింగయ్య అన్నారు. ఎస్ ఎల్ బి సి, నక్కల గండి ఎత్తిపోతల పథకాల కోసం అసెంబ్లీ వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేలాదిమంది పాద యాత్ర చేయడంలో లింగయ్య పాత్ర మరువలేనిది అన్నారు. రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ఉద్యమంలో దిగవంగత గులాం రసూల్ తో కలిసి కీలక పాత్ర పోషించారన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలను నిర్వహించి ఈ ప్రాంతంలో భూ పంపిణీకి ముందు నిలిచాడన్నారు. మూడు దశాబ్దాల పాటు ప్రజా ఉద్యమంలో నిలిచిన గొప్ప నాయకుడు కామ్రేడ్ లింగయ్య అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి ప్రజలతో కలిసి సిపిఐ కార్యకర్తలు, నాయకులు ముందు నడవాలన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలే లింగయ్యకు నిజమైన నివాళి అని కొనియాడారు. ప్రజల కోసం పనిచేసిన లింగయ్యను ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు. సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పళ్ళ వెంకట్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, రాష్ట్ర నాయకుడు ఉజ్జిని రత్నాకర్ రావు, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల సిపిఐ కార్యదర్శిలు నెల్లికంటి సత్యం, గోదా శ్రీరాములు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కొరిమిద్దె శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కలకొండ సంజీవ, జిల్లా కమిటీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, కోతుల పురం గ్రామం మాజీ సర్పంచ్ పొట్ట సత్యం, నాయకులు చిలివేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, లింగయ్య సతీమణి అనసూయ, కుటుంబ సభ్యులు, సిపిఐ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. అంతకుముందు ప్రజానాట్య మండలి కళాకారులు ఆటలు ఆడుతూ పాటలు పాడారు.

## మోతె మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

రెవిడలా సౌభాగ్యమ్మ (62) హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో గురవయ్య(58) లు మృతి చెందారు సమాచారం తెలుసుకొని స్థానిక ఎస్సై యాదవేందర్ రెడ్డి సంఘటన సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి సిఐ రామకృష్ణారెడ్డి లో ఈ ప్రమాద సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు అనంతరం ప్రమాదం ఎలా జరిగిందో దర్యాప్తు చేస్తామని తెలియజేశారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

### ఎమ్మెల్యే కుంభం సారథ్యంలో భువనగిరి మున్సిపల్ పీటాన్నికైవసం చేసుకున్న పోతం శెట్టి వెంకటేష్



భువనగిరి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అడుగుపెట్టిన వేళ స్థానికంగా రాజకీయ పరిణామాలు శరవేగంగా మారాయి. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని కైవసం చేసుకున్న 29వ వార్డు కౌన్సిలర్ పోతంశెట్టి వెంకటేష్, ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా ఎన్నికైన పోతంశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ నేను చైర్మన్ ఎన్నిక కావడానికి కృషి చేసినటువంటి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కౌన్సిలర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ భువనగిరి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని,ఇవన్నీ అమలు అయ్యేవరకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు.అలాగే ప్రజలకు మున్సిపాలిటీ లో ఎటువంటి పనులు ఉన్న నేరుగా తన దగ్గరికి రావొచ్చని పూర్తిగా వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# మాభూమి మాకు ఇప్పించండి

### వారసత్వ భూమిలో మున్సిపాలిటీ వారు అక్రమ నిర్మాణాలు మాకు న్యాయం చేయండి అంటూ అధికారులను వేడుకుంటున్న బాధితులు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి) మా భూమి మాకు ఇప్పించండి మహాప్రభు అంటూ అధికారులను వేడుకుంటున్నా బాధితులు వివరాల్లోకి వెళ్తే పట్టణంలోనీ గోవిందపురం నందు వాటర్ ట్యాంక్ పక్కన గల స్థలం గత కొన్ని సంవత్సరాల నుండి ఇట్టి మల్ల రామయ్య కుమారులు కోటయ్య పూర్వికులు నుండి ప్రస్తుత వీరి వారసులు ఇట్టి మల్ల వెంకటేశ్వర్లు, జానకి రాములు ,రామకృష్ణ వారు స్వాధీననా అనుభవ కబ్జాలో ఉన్న సుమారు మూడు గుంటల భూమిలో మున్సిపాలిటీ వారు కబ్జాదారులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సంబంధిత శాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఏకపక్ష ధోరణితో కమ్యూనిటీ హాల్ ను నిర్మాణం గావించుటకు పనులు మొదలు పెట్టినారు పూర్వం నుండి కబ్జాలో ఉన్నవారు ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారులకు అర్జీ చేసుకుని తమ స్థలాన్ని తమకు ఇప్పించమని కోరుతున్నారు. వందేళ్ళ నుండి తమ ఆధీనంలో ఉన్న స్థలంలో అక్రమ నిర్మాణం చేసి తమకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మూడు అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



మిర్యాలగూడ, ఫిబ్రవరి 28, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలం ఆలగడప చెక్ పోస్ట్ వద్ద బుధవారం తెల్లవారుజామున 3 ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై సతీష్ వర్మ తెలిపారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల, పెంచికల్ దిన్నె గ్రామాలకు చెందినసామా తేజ, రాపోలుసైదులు,గుండ్ల రమేష్ లు ఇలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లతో అలగడప శివారులోని మూసీ నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పక్కా సమాచారంతో తన సిబ్బందితో దాడి చేసి డాక్టర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనలో డ్రైవర్లతోపాటు,ట్రాక్టర్ ఓనర్ లైన శాఖమూరి శ్రీకాంత్, పంగ శ్రీనులపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



మిర్యాలగూడ, ఫిబ్రవరి 28, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం మిర్యాలగూడ కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మరో రెండు పథకాలు మహాలక్ష్మి, గృహ జ్యోతి పథకాల అమల్లో భాగంగా మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు ప్రారంభించడం హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్ ) మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర నెలల్లోనే 4 పథకాలను అమలు చేసిందని,కచ్చితంగా ఇచ్చిన హామీ ప్రకారం రానున్న రోజుల్లో అరు గ్యారెంటీలను అమలు చేస్తుంది అని అన్నారు. తెలంగాణలో 10 ఏళ్ల తర్వాత ఇప్పుడే ప్రజల ప్రభుత్వం పరిపాలన చేస్తుంది అని అన్నారు.ప్రజల బాగోగుల కోసమే నిరంతరం పరితపించే నాయకుడు మనకు ముఖ్యమంత్రి గా రావడం మన తెలంగాణ ప్రజల అదృష్టం అని, గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులకే వీలుపడేది కాదని ఆయన ఫామ్ హౌస్ లోనే ఉండి పరిపాలన సాగించే వారని కానీ ఇప్పుడు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా పాలన సాగిస్తున్నటువంటి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే రోజుల్లో వారు మేనిఫెస్టోలో పెట్టినటువంటి పథకాలనే కాకుండా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో స్కీములకు రూపకల్పన చేస్తారని,పేద ప్రజల కోసం పుట్టిన నాయకుడని అలాంటి వారి పాలనలో నన్ను కూడా ఒక భాగస్వామిని చేసినందుకు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరికీ నేను ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు.

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా కంటక ప్రజా వ్యతిరేక పాలనకు ముగింపు జరిగి, ఇప్పుడు రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన ప్రారంభమై దాదాపుగా 75 రోజులు అయిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నాలుగు పథకాలను ప్రారంభించిందన్నారు.రాబోయే కాలంలో మిగిలిన పథకాలన్నింటినీ పూర్తి చేస్తుందన్నారు.పథకంలో లబ్ధిదారుల పేర్లు ఎవరైనా రాకపోతే ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వెంటనే ఎంపీడీవో,ఎమ్మార్వో కార్యాలయంలో గానీ మున్సిపల్ కార్యాలయంలో గాని అధికారులు సంప్రదించి వారికి ఆ పథకం రాకపోవటానికి గల కారణాలను తెలుసుకొని వెంటనే అమలయ్యేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం ప్రతినెలా ఉంటుందని ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్,ఎంపీపీ లు నందినిరవితేజ, సునీత కృపయ్య,కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, కొమ్మ నాగలక్ష్మి,పందిరి అనిత, గుంజా శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్,ఎంపీటీసీలు బెజ్జం సాయి,జగ్గారెడ్డి చలపతిరావు,కిరణ్, అంజిరెడ్డి ,శంకర్ రెడ్డి మెడ సురేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హజార్, ఉపాధ్యక్షులు సిద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో నవభారత్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

భువనగిరి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) మంగళవారం రోజున మహాత్మా గాంధీ యూనివర్సిటి ప్రకటించిన డిగ్రీ ఐదవ,మూడవ మరియు మొదటి సెమిస్టర్ ఫలితాలలో స్థానిక శ్రీనవభారత్ డిగ్రీ మరియు పీజి.కళాశాల విద్యార్థులు ఐదుగురు 10/10 జీ పీ ఏలు సాధించి యూనివర్సిటీ స్థాయి లో టాప్ 1 లో నిలిచి తమ సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులుబండ శ్రీవల్లిక (10/10)బీ కామ్ సీ ఏ 5వ సెమిస్టర్,హమీమ్ సుమయ్య 10/10) బీ కామ్ (సీ ఏ )-5వ సెమిస్టర్, ఊదరి సాహితి 10/10)బీ కామ్ (సీ ఏ )5వ సెమిస్టర్ సిద్దావతుల సృజన 10/10)బీ కామ్ (సీ ఏ మొదటి సెమిస్టర్,వల్లపు మానస (10/10) ఎం ఎస్ సీ ఎస్ మొదటి సెమిస్టర్ లతోపాటుగా 9.50జీ పీ ఏ లి కు పైగాలి53 మరియు 9.00 జీ పీ ఏ కు పైగా లి147 మంది విద్యార్థులు ర్యాంక్ లు సాధించారని అన్నారు.వీరితో పాటుగా మరెందరో ఉత్తమ ఫలితాలను సాధించారు.ఈ సందర్బంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ ఎల్లేష్,అకాడమిక్ కోఆర్డినేటర్ రమేష్ టాస్క్ కోఆర్డినేటర్ సంతోష్,ఏ ఓ,పూల్ చంద్ అధ్యాపకులు స్వామి, భరద్వాజ్,పద్మ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో ఆకట్టుకున్న సైన్స్ డే వేడుకలు

నడిగూడెం, ఫిబ్రవరి 28 ,ప్రజా జ్యోతి: అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు 60 విభాగాలకు సంబంధించిన ప్రయోగాలను ఏర్పాటు చేశారు. వీటిలో వాటర్ సైకిల్ సిస్టం , మానవ శరీరంలో ముఖ్యమైన అవయాల పనితీరుపై ఏర్పాటు చేసిన లైఫ్ సైకిల్ ప్రదర్శన ఆకట్టుకుంది. వీటితోపాటు 3 డి హోలో గ్రామ్, రోబో ,రాకెట్ ,ఏటీఎం ,లిఫ్ట్ ,లైట్ హౌస్ తృణధాన్యాలతో ఏర్పాటు చేసిన ఆకృతులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ప్రదర్శనలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమ్య, సైదులు, హర్ష, వీరయ్య ,రజియా ,హనీఫా ,భాగ్యలక్ష్మి, మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైలక్ష్మి నర్సయ్యని కలిసిన జాన్ పహాడ్ మజీద్ కమిటీ



పాలక వీడు, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలం నూతన యస్ ఐ గా వచ్చిన లక్ష్మి నర్సయ్య ను మండల పరిధి లోని జాన్ పహాడ్ గ్రామ మజీద్ కమిటీ ముస్లిం సోదరులు బుధ వారం రోజున కలిసి షాలువా తో సత్కరించి, మక్కా మసీదు చిహ్నం ఇచ్చి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదర్ సాబ్ షేక్ పీరు సాహెబ్, వైస్ చైర్మన్ గన్న సైదా, సెక్రెటరీ సైదులు, నజీర్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఒత్తిడికి లోను కావొద్దు

### ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ దేశి రెడ్డి వెంకట్ రెడ్డి

యాదాద్రి(వలిగొండ)ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి న్యూస్):మండల పరిధిలోని రెడ్లరేపాక, పహిల్వాన్ పురం గ్రామాలలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశి రెడ్డి వెంకట్ రెడ్డి విద్యార్థులు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో బుధవారం వారికి ఉచితంగా వివరించడం జరిగింది. పరీక్ష సమయంలో విద్యార్థులు తీవ్ర ఒత్తిడి, స్ట్రెస్ కు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆయన తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. మనం వచ్చింది వచ్చి పోవడానికి కాదు ఏదైనా ఇచ్చి పోవడానికి అని తెలియజేసిన ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత గంప నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నల్లగొండ ఇంచార్జ నూనె సుదర్శన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక ప్రధానోపాధ్యాయులు గంగ దారి బిక్షపతి, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, వరమ్మ, పహిల్వాన్ పురం ఉపాధ్యాయులు గురు ప్రసాద్, కృష్ణమూర్తి, విమల, అండాలు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా కోతి సంపత్ రెడ్డి గారు ప్రమాణస్వీకారం



హుజూర్నగర్ టౌన్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి. బుదవారం మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి అధ్యక్షత జరిగిన కౌన్సిల్ సమావేశం లో ప్రత్యేక అధికారి హుజూర్ నగర్ ఆర్ డీ ఓ జగదీష్ రెడ్డీ ఆద్వర్యం లో వైస్ చైర్మన్ ఎన్నిక జరగ గా 12వార్డ్ కౌన్సిలర్ వెలిదండ సరిత ప్రతిపాదించగా 22 వార్డ్ కౌన్సిలర్ అమరబోయిన సతీష్ బలపరచి 21 మంది కౌన్సిలర్స్ఆమోదం తో కాంగ్రెస్ పార్టీ కీ చెందిన 3 వార్డ్ కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు



## ఆకాంక్ష ప్లేవేలో స్వపరిపాలన దినోత్సవం

హాలియా,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి):హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఆకాంక్ష ప్లేవే స్కూల్ లో బుధవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు హాజరై విద్యార్థులను అభినందిస్తూ వారు మాట్లాడారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు స్వపరిపాలన దినోత్సవాలు దోహదపడతాయని అన్నారు. స్వపరిపాలన దినోత్సవంలో వివిధ పాత్రలను సమర్థవంతంగా ఒక్కరోజు నిర్వహించి పలువురిని ఆకట్టుకున్న విద్యార్థులను వారు అభినందించారు. గవర్నర్ గా జి. రేవంత్,ముఖ్యమంత్రి ఎ.యశ్వంత్, డిప్యూటీ సీఎం కే.రుషికేత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి ఆకాష్, ఆరోగ్య శాఖ మంత్రి నిదీప,హెూమ్ మినిస్టర్ నవదీప్ తేజ్,ఎమ్మెల్యే స్నేహ రెడ్డి, కలెక్టర్ త్రివేదీ,డీఈవో ఎస్ సాత్విక్, ప్రిన్సిపాల్ ప్రస్తుతి లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూరపాటి దేనిజా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో సిద్దార్థ విద్యార్థుల ప్రతిభ

### 3వ సెమిస్టర్ లో 10కి 10 జీపీఏ సాధించిన బీకాం(సీఏ) స్టూడెంట్ ఎస్.కె సన.

### చైర్మన్ మైలారిశెట్టి సైదారావు.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి): మంగళవారం వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ మొదటి,మూడవ,ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని జిల్లా కేంద్రంలోని సిద్దార్థ డిగ్రీ కాలేజ్ చైర్మన్ మైలారిశెట్టి సైదారావు అన్నారు.బుధవారం ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీకాం(సీఏ) స్టూడెంట్ ఎస్ కె.సన 10కి 10 ఎస్ జీపీఏ సాధించినట్లు తెలిపారు.డిగ్రీ 3వ సెమిస్టర్ బీకాం (సీఏ) స్టూడెంట్స్ టీ.త్రివేణి 9.88 జీపీఏ,ఎస్ కె.కౌసర్ 9.80 జీపీఏ సాధించారని అన్నారు.డిగ్రీ 5వ సెమిస్టర్ లో బీఎస్సీ(బిజడ్ సీ) గ్రూప్ స్టూడెంట్ ఎం.శృతి 9.64 జీపీఏ సాధించినట్లు తెలిపారు.వీరితోపాటు మరో 20 మంది విద్యార్థులు 9 కి పైగా జిపిఏను సాధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాణి, అధ్యాపకులు సతీష్, రమేష్, విజయ్ కుమార్, సతీష్,అఖిల్, మధు, నాగిని, జానయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి నర్సాపూర్‌కు బదిలీ



హుజూర్నగర్ టౌన్ ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి ) నర్సాపూర్ ఆర్డీవో విధులు నిర్వహిస్తున్న వి.శ్రీనివాసులు హుజూర్ నగర్ ఆర్డిఓ గా బదిలీ



## రోటరీ క్లబ్ అధ్యక్షులు జగన్ ఆధ్వర్యంలో సైకిల్లు పంపిణి

భువనగిరి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినిలకు,5 సైకిల్ లను,అందజేసిన భువనగిరి క్లబ్ అధ్యక్షులు పడమటి జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిని విద్యార్థులు,మెరుగైన విద్యను అభ్యసించేందుకు పట్టణాలకు రావడం జరుగుతుందని బస్సు సౌకర్యం కూడా సరిగా లేని గ్రామాల నుండి వచ్చే విద్యార్థినిలకు ఈ సైకిల్ లను అందజేయడం,ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే విద్యార్థులు బాగ చదువుకొని ఉన్నత శిఖరాలకుఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఆగేశ్వరరావు, కోశాధికారి,వేమూరి అశోక్ కుమార్,ఎలక్ట్రిక్ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ఈదులకంటి,కర్ణాకర్ గౌడ్, మధు,పాఠశాల ప్రధానోపాధ్యా యులు డాక్టర్,రంగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లాంచనాప్రాయమైన ఎంపీపీ మల్లెల రాణి ఎన్నిక

**మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తా ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య**

**కోదాడ ఎంపీపీగా మల్లెల రాణి ఏకగ్రీవ ఎన్నిక**





కోదాడ టౌన్ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి) కోదాడ మండల పరిషత్ అధ్యక్షురాలుగా మల్లెల రాణి బ్రాహ్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత నెల లో కోదాడ ఎంపీపీ కవితా రెడ్డి పై అవిశ్వాస తీర్మానం కు సిద్ధం కాగా ఆమె ముందస్తుగా రాజీనామా చేశారు. కాగా అధికారులు వైస్ చైర్మన్ మల్లెల రాణి బ్రహ్మయ్య కు ఇంఛార్జి ఎంపీపీ గా బాధ్యతలు అప్పగించారు. కాగా మంగళవారం పాలకవర్గం సమావేశం నిర్వహించి ఎంపీపీ ఎన్నిక ఆర్డీవో సూర్యనారాయణ నిర్వహించారు. మొత్తం మండలం లీక్ 11 మంది ఎంపీటీసీలు ఉండగా ఇద్దరు చనిపోయారు. మిగతా 9 మంది హాజరు కావాల్సి ఉండగా బీఆర్ ఎస్ పార్టీ కి చెందిన గుడిబండ, కాపుగల్లు 1, కూచిపూడి ఎంపీటీసీ లు హాజరు కాలేదు. మిగతా ఆరుగురు సభ్యులు హాజరై మల్లెల రాణి బ్రహ్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ ఆమే కు నియామకం పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. తన ఎంపికకు సహకరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు ,జడ్పిటిసి కృష్ణకుమారి శేషు,నాయకులు పాండురంగ రావు, ఎర్నేని బాబు, సిహెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి,వంగవీటి రామారావు పాలకవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన మల్లెల రాణి బ్రహ్మయ్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకవర్గ సభ్యులు మిత్రులు బంధువులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**దర్జీలకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇవ్వాలి**

మునుగోడు ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి): దశాబ్దాల పాటునుండి దర్జీ వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న దర్జీలను ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ రుణాలను అందించాలని మునుగోడు మండల మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా మునుగోడు మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తదనంతరం సీనియర్ టైలర్లను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డాల్ఫిన్ టైలర్ శ్రీను మాట్లాడుతూ మారిన ఫ్యాషన్ ప్రపంచంలో దర్జీల పరిస్థితి దయనీంగా ఉందని, రెడీమేడ్ దుస్తులపైనే యువత దృష్టి సారించిందని అన్నారు. రెడీమేడ్ రంగం విస్తరించడంతో టైలరింగ్ కు గిరాకులు లేక అవస్థలు పడుతున్నారని, చేతివృత్తులను కాపాడుకునేందుకు ప్రభుత్వం నుండిసబ్సిడీ రుణాలు అందజేస్తే చేతివృత్తులకు చేతినిండా ఉపాధి అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ,మిర్యాల రవి,గోవర్ధన్,అవ్వారి చంద్రశేఖర్,పి యాదయ్య, డి నరసింహ,పి కృష్ణయ్య, జె పెంటయ్య,ఆర్ సైదులు, ఎస్ శంకర్,గుర్రాల సైదులు, జీడిమడ్ల నరేష్,అశోక్, జడిగం సతీష్ కుమార్, బండారి రఘు తదితరులు పాల్గొన్నారు.





## పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలి

కోదాడ టౌన్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) పాఠశాల స్థాయిలో పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడతాయని ప్రిన్సిపల్ పొట్ట కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలన్నారు. శాస్త్ర వేత్తలు జీవితాలు త్యాగం చేసి భావితరాలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకొని పరిశోధన రంగాల వైపు మళ్లా లని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు చంద్రయాన్-%×%, చంద్రయాన్- %××%. గుండె పనితీరు, ఉపిరితిత్తుల పనితీరు, టర్బైన్, సోలార్ సిస్టమ్, అగ్నిపర్వతం, ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు, వాటర్ సైకిల్, ఏటీఎం మిషన్, స్టీమ్ పవర్ వంటి 84రకాలైన ఉత్తమమైన ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు మల్లేశ్వర రావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## లక్ష్యా పాఠశాలలో ఘనంగా సైన్స్ వేడుకలు

హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి) : హాలియా పట్టణంలోని లక్ష్యా పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం లక్ష్యా పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై సతీష్ రెడ్డి హాజరై విద్యార్థులచే తయారుచేసిన ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకొని జీవితంలో సైన్స్ పట్ల ఆసక్తిని కనబర్చి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,డైరెక్టర్లు నర్వనేని సతీష్,భాస్కర్ రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొదటి రోజు ఇంటర్ పరీక్షలు

నాంపల్లి,ఫిబ్రవరి,28(ప్రజా జ్యోతి):రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరపు పరీక్షలు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా జరిగినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ (సి ఎస్) ఈ.రజినీకాంత్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ (డివో )ఈ.సంపత్ రావులు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటిరోజు జరిగిన తెలుగు, సంస్కృతం, ఉర్దూ, అరబిక్ పరీక్షలకు 388 మంది హాజరు కావాల్సి ఉండగా, 373 మంది హాజరయ్యారు. మొదటి రోజు పరీక్షకు సెట్ 'ఏ' ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశారు.



## చైతన్య హైస్కూల్‌లో ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన

**ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిట్లు అభినందించిన జయంతి,నర్సిరెడ్డి**




మిర్యాలగూడ, ఫిబ్రవరి 28, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో గల చైతన్య హై స్కూల్ లో బుధవారం జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకొని వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఏటా అనవాయితీగా తొలి నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త సర్ సివి రామన్ జన్మదినోత్సవ సందర్భంగా జాతీయ సైన్స్ డే గా ఫిబ్రవరి 28న జరుపుకుంటారు. చైతన్య హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ వివిధ అంశాలపై రూపొందించిన సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శనలో ఉంచారు. వాటిని కాలనీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించి విద్యార్థులను అభినందించారు. పలువురిని ఆకట్టుకునే విధంగా విద్యార్థులు సైన్స్ ప్రయోగాలను తయారు చేసుకొని రావడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రెడబోతు నర్సిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యార్థుల యొక్క ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి విద్యార్థులు కు సైన్స్ పట్ల అభిరుచిని కలగజేయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు వారికి ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. సైన్స్ డే నిర్వహణ వల్ల విద్యార్థులలో ఉత్సాహాన్ని ఇవ్వడమే గాక భవిష్యత్తులో ఒక సైంటిస్ట్ గా ఎదగడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ రెడబోతు జయంతి మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులలో మంచి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు కరస్పాండెంట్ నర్సిరెడ్డి, ప్రిన్సిపాల్ జయంతిలు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వెంకటచారి, రాము, లతీఫ్, హరిప్రసాద్, వాణి, వెంకటేశ్వర్లు, సబితా, ధనలక్ష్మి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌తోనే మానవ మానగడ సాధ్యం

**బూసి రెడ్డి మహేందర్ రెడ్డి**



చౌటుప్పల్ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ) సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యమని మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బూసిరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్ లోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో సైన్స్ డే ని పుష్కరించుకొని, నోబెల్ పురస్కార గ్రహీత.సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూసి రెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగాలలో ఉన్నత శిఖరాలు చేరుకునేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బూసి రెడ్డి మహేందర్ రెడ్డి,అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనైతికంగా చైర్మన్ వైస్ చైర్మన్ ఛేజిక్కున్న కాంగ్రెస్ బీజేపీ

భువనగిరి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలుపుల అమరేందర్ మరియు బిఆర్ఎస్ పార్టీ,పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ మాట్లాడుతూ,భువనగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మరియు,బిజెపి పార్టీ రెండు పార్టీలు ఒకటై కాంగ్రెస్ పార్టీ కి 17 మంది కౌన్సిలర్ అభ్యర్థులు ఉన్నప్పటికీ చైర్మన్ సాధించుకొని వైస్ చైర్మన్ ను పోటీకి పెట్టకుండా,మరియు బిజెపి పార్టీ కి,7 మంది కౌన్సిలర్లు ఉన్నవారు,వైస్ చైర్మన్ ఎన్ని కావటానికి సహకరించి గత అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ వార్డులలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ ఓట్లు వచ్చి కాంగ్రెస్ విజయం సాధించడానికిబిజెపి మద్దతు ఇచ్చినందుకు ప్రతిఫలంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ యొక్క రుణం తీర్చుకోవడం జరిగిందని అన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రతి సభలలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ఒకటే అని అసత్యపు ప్రచారం చేయడం ప్రజలందరూ చూస్తూ ఉన్నారని కానీ ఈరోజు భువనగిరి మున్సిపాలిటీలో జరిగిన కాంగ్రెస్ బిజెపి పొత్తును ప్రజలు ప్రత్యక్షంగా చూస్తూ ఉన్నారని అన్నారు.కాబట్టి భువనగిరి నియోజకవర్గ ప్రజలందరూ గమనించవ



లసిందిగా విజ్ఞప్తి చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మీద ఏ పార్టీలు కూడా ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని మరొక్క సారి గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్,మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మాజీ చైర్మన్ పెంట నరసింహ బిఆర్ఎస్,పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు,ఇట్టబోయిన గోపాల్,ఇక్బాల్ చౌదరి గారు చేన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## రామన్ ఎఫెక్ట్ ప్రపంచానికి తలమానికం

హాలియా,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి) : హాలియా పట్టణంలోని టైం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ భారత గడ్డపై చదువుకుని రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టి ప్రపంచానికి తలమానికంగా ఆయన నిలిచాడన్నారు.నేటి విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకొని సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని ఉన్నత సాయికి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉచిత వెబ్ డిజైనింగ్ ట్రైనింగ్ పోస్టర్ ఆవిష్కరించిన డిఎస్పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో ప్రారంభం కానున్న ఉచిత వెబ్ డిజైనింగ్ శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐటీ ట్రైనర్ మహమ్మద్ సాజీద్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ యువతి యువకులు, ఐటీ రంగ ఔత్సాహికుల కొరకు రోబోకలాం టెక్నాలజీస్ సంస్థ సౌజన్యం తో జాబ్ ఓరియంటెడ్ ట్రైనింగ్ ను, సామరిటన్స్ స్టాండ్ అప్ అర్గనైజేషన్ ఆందుబాటులోకి తెచ్చిందన్నారు. ఇట్టి ట్రైనింగ్ లో వెబ్ డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్,సోషల్ మీడియా మేనేజ్మెంట్ పై శిక్షణ జరుగునున్నట్లు తెలిపారు.ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగర యువత స్కిల్స్ ని డెవలప్ చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని డి.ఎస్.పి రాజ శేఖర్ రాజు అన్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ శిక్షణ లో ఏదైన డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన విద్యార్థులు, జాబ్స్ కోసం ప్రయత్నిస్తున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. సామరిటన్స్ సంస్థ ద్వారా 2014 నుండి ఎంతో మంది విద్యార్థులు లబ్ధి పొంది ఉన్నత స్థానాలలో సేవలందిస్తున్నారని,అలాగే ఈ యొక్క అవకాశాన్ని కూడా సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. ఈ ఉచిత శిక్షణకు సహకరిస్తున్న ప్రతి యొక్క ట్రైనర్ అండ్ వాలంటీర్స్ కు సంస్థ అధ్యక్షుడు మహమ్మద్ సాజీద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమార్, రమేష్, నేమత్ పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

చిలుకూరు : ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సివి రామన్ చిత్రపటం కు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో చాట్స్ ద్వారా చేసిన సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్జి శివకుమార్, ఉపాధ్యాయులు స్వామి, వెంకటరెడ్డి, చంద రాములు, అరుంధతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దిగ్ర్భాంతి

### మరణించిన కుటుంబాలను ఆదుకుంటాం

### క్షతగ్రాతులకు మెరుగైన వైద్యం అందించండి.



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):మోతె మండలం జాతీయ రహదారిపై ప్రమాద ఘటన పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు.ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ జిల్లా కలెక్టర్ యస్.వెంకటరావు,ఎస్పీ రాహుల్ హేగ్డే లను ఆదేశించారు.మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.



## మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కోతి సంపత్ రెడ్డి

### 21 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవ ఎన్నిక

### ప్రమాణస్వీకారం చేయించిన ఆర్డిఓ

హుజూర్ నగర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా కోతి సంపత్ రెడ్డి ఎన్నికయ్యారు. బుదవారం మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి అధ్యక్షత జరిగిన కౌన్సిల్ సమావేశం లో ప్రత్యేక అధికారి హుజూర్ నగర్ ఆర్ డీ ఓ జగదీష్ రెడ్డీ ఆద్వర్యంలో వైస్ చైర్మన్ ఎన్నిక జరగగా 21 మంది కౌన్సిలర్లు ఏకాభిప్రాయ ఆమోదం తెలపడంతో 12వార్డ్ కౌన్సిలర్ వెలిదండ సరిత ప్రతిపాదించగా, 22వ వార్డ్ కౌన్సిలర్ అమరబోయిన సతీష్ బలపరచి కాంగ్రెస్ పార్టీ కీ చెందిన 3 వార్డ్ కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి సంపత్ రెడ్డిని ప్రమాణస్వీకారం చేయించి ఆమోద పత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని స్థాయిలలో పకడ్బందీ ఏర్పాటు చేసుకోవాలి

### జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ కె.నారాయణ రెడ్డి

భువనగిరి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి ) బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపర్డెంట్లు,డిపార్ట్మెంటల్ అధికారులు,విద్యాశాఖ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. 18-03-2024 తేదీ నుండి 02-04-2024 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నం దున పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలని సీసీ కెమెరాలు త్రాగునీటి వసతి, టాయిలెట్స్ విద్యుత్ సౌకర్యం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చూసుకోవాలని తెలిపారు.పరీక్షల సమయం, నిర్వహణపై ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లకు, ఎలక్ట్రానిక్ గాడ్జేట్స్ కు, అనుమతి లేదని అలాగే బయట వ్యక్తులను కేంద్రాల్లోకి అనుమతించవద్దని,దివ్యాంగులకు కావలసిన ఏర్పాట్లు చేయాలని,స్క్రైబ్ లను ఏర్పాటు చేయాలని ప్రతి విద్యార్థిని



క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే పరీక్షా కేంద్రాలలోకి అనుమతించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు మెటీరియల్ తీసుకురావడం, పరీక్షల అనంతరం తిరిగి ప్యాకింగ్ చేయడంపై సరైన అవగాహన కలిగి ఉండాలని



తెలిపారు.ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమ వుతున్నందున పరీక్షా కేంద్రానికి ఉదయం8:30 గంటలకే విద్యార్థులకు చేరుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అవలంబిస్తూ
# శాస్త్రీయ సాధనాలపై దృష్టి సారించాలి
## జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య







నిడమనూరు ,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అవలంబిస్తూ శాస్త్రీయ సాధనాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. నిడమనూరు మండలంలోని రాజన్నగూడెం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం సైన్స్ డే సందర్భంగా విద్యార్థి దశ నుంచి సైన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెంపొందించుకున్నట్లయితే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య , ఉపాధ్యాయులు సైదిరెడ్డి,సరిత లు అన్నారు.అదేవిధంగా నోబెల్ బహుమతి గ్రహీత డా. సి వి రామన్ జీవిత చరిత్ర గురించి , సైంటిస్ట్ ల గురించి విద్యార్థులకు సరిత వివరించారు. సైన్స్, ఆవిష్కరణల స్ఫూర్తిని విద్యార్థులు అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు. సైన్స్ అభివృద్ధి చెందడం వల్ల మానవ జీవితంలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. భారతదేశానికి చెందిన చంద్రశేఖర వెంకట్రామన్ 1928 సంవత్సరంలో ఫిబ్రవరి 28వ తేదీన రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో పాటు భౌతిక శాస్త్రంలో చేసిన కృషికి గుర్తుగా నోబెల్ బహుమతి వచ్చిందని అన్నారు. దీంతో ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న సైన్స్ డే జరుపుకుంటున్నామని అన్నారు. సైన్స్ అనేది మన జీవితాన్ని ఎంతో ప్రభావితం చూపుతుందన్నారు. నేడు మానవుడు గ్రహాలపైనే గాక చంద్రమండలం పైకి కూడా వెళ్లగలుగుతున్నాడని దీని అంతటికి సైన్సే కారణమన్నారు. మన విశ్వం, రంగుళవల్లిలో సైన్స్ చిత్రాలు గురించి సైన్సు తెలుపుతుందన్నారు. ప్రతిరోజు కొత్త ఆవిష్కరణలు జరుగుతున్నాయని వీటన్నింటికీ సైన్స్ ప్రధాన కారణం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రంగుళవల్లిలో సైన్స్ చిత్రాలు పనిచేసే విధానం,రాకెట్ వ్యవస్థ, చంద్రయాన్, ఫ్రిడ్జ్,కూలర్ తో పాటు పలు ప్రయోగాలను చేసి వాటి గురించి వివరించినట్లు ,విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదయ్య ఉపాధ్యాయులు సైదిరెడ్డి, రామారావు, సరిత, గణేష్, సింహాద్రి, నిర్మల, హుస్సేన్ , తదితరులు,పాల్గొన్నారు.



# వరుస రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు
## ఎస్సై అజయ్ కుమార్....

నడిగూడెం, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)ఆటో ప్రమాదాలపై ఎస్సై అజయ్ కుమార్ బుధవారం సాయంత్రం నడిగూడెం మండల కేంద్రంలో గల బస్టాండ్ సెంటర్ వద్ద వరుస ఆటో ప్రమాదాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల మండలంలో జరిగిన ప్రమాదం గురించి గానీ, నేడు మోతే మండలంలో జరిగిన ఆటో ప్రమాదంపై ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఆటో డ్రైవర్లు తప్పక లైసెన్స్ కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా ఆటోలో గరిష్టంగా ఐదుగురు ప్రయాణికులు కంటే ఎక్కువ ఉండరాదని, డ్రైవర్ కి ఇరు ప్రక్కల కూర్చోరాదని, ఆటోలో సౌండ్ సిస్టం తీసివేయాలని అన్ని డాక్యుమెంట్ పత్రాలు డ్రైవర్ దగ్గర కచ్చితంగా ఉండాల్సిందేనని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అజయ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు..



# ఇరిగేషన్ డి ఈ పిచ్చయ్యను సస్పెండ్ చేయాలి

నాగారం ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి. ఇరిగేషన్ డి ఈ పిచ్చయ్యను సస్పెండ్ చేయాలని నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట రైతులు కోరారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దిన్ చెరువు లోని సాగునీరు చేపల కాంట్రాక్టర్ దుర్వినియోగం చేస్తున్నారని పత్రిక విలేకరులకు తెలుపగా పత్రికలలో సోమవారం వార్తను ప్రచురించారు. బుధవారం విచారణకు వచ్చిన ఇరిగేషన్ డి పిచ్చయ్య రైతులకు సమాచారం ఇవ్వకుండా చేపల చెరువు సొసైటీ సభ్యులకు మాత్రమే ఇచ్చి విచారణ చేశారు. ఇట్టి విషయంపై రైతులమైన మేము సమాచారం ఇవ్వలేదని అడగగా మీకెందుకు సమాచారం ఇవ్వాలని మాపై దురుసుగా మాట్లాడి సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయారు. రైతుల బాధను పట్టించుకోకుండా చేపల కాంట్రాక్టర్ సొసైటీ సభ్యులకు మద్దతు ఇవ్వడం బాధాకరమైన విషయమని వాపోయారు. ఈ కార్యక్రమంలో రైతులు మేడి మల్లేష్ వడ్డే వెంకటయ్య వంగూరి సోమ నరసయ్య ఇటుకాల మహేందర్ వడ్డే మల్లేష్ వడ్డే రమేష్ పంది కిరణ్ మేడి రమేష్ ఈథుల రమేష్ పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు

రాజాపేట, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొదటగా సివి రామన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచిని కలిగి ఉండాలని, సమాజంలో ఉండే సమస్యలకు పరిష్కారం కనిపెట్టే విధంగా ఆలోచనలు చేయాలని తద్వారా మేధస్సు పెరుగుతుందని, పరిశోధన నైపుణ్యాలు అలవడుతాయని అన్నారు. ఆనాదిగా పాటిస్తున్న సాంప్రదాయాలలో ఇమిడి ఉన్న విజ్ఞానం తెలుసుకుంటూ శాస్త్రీయ వైఖరి పెంపొందించుకుంటూ అలాగే మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. విద్యార్థులు కొత్త కొత్త ఆవిష్కరణలు చేసే దిశగా ప్రయత్నించాలని అదేవిధంగా ఇప్పటికే ఆవిష్కరణ చేసిన వాటిని మరింత సులభతరం చేసే దిశగా ప్రయత్నించాలని కోరారు. ప్రపంచానికి కాంతి పరిక్షేపణపై విజ్ఞానాన్ని అందించిన చంద్రశేఖర వెంకటరామన్ సేవలు శ్లాఘనీయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా జంతు సంక్షేమంపై వ్యాసరచన పోటీ, సైన్స్ టాలెంట్ టెస్ట్, క్విజ్ కాంపిటీషన్, సివి రామన్ జీవిత చరిత్రపై వకృత్వ పోటీ, సైన్స్ చిత్రాలతో రంగోలి పోటీ, 'ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం" అనే అంశంపై సైన్స్ డ్రామా, మోనో యాక్షన్, సైన్స్ పాటల పోటీల వంటి కార్యక్రమాలు నిర్వహించారు . వీటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులు సైన్స్ ఉపాధ్యాయులు ఇప్ప సంజీవులు, దుడక జానయ్య, బాశెట్టి విష్ణు, యారాల నిరంజని ల సౌజన్యంతో అందించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిందం మహేష్, పెద్దాపురం రాధిక, జక్కుల ప్రభాకర్, కరుణకుమారి, పత్తిపాక శ్రీనివాస్, బి.నరేందర్, కందాడ రోహిణి, పెద్ది రాజ్ కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సొసైటీ అభివృద్ధికి కృషి
## చిలుకూరు మండలం బేతవోలు సొసైటీలో సమీక్ష నిర్వహిస్తున్న చైర్మన్

చిలుకూరు : ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) బేతవోలు సొసైటీ అభివృద్ధికి తను వంతు కృషి చేస్తానని చైర్మన్ బాషం సైదులు అన్నారు. బుధవారం మండలంలోని బేతవోలు గ్రామ ప్రాథమిక సహకార సంఘం లో నిర్వహించిన కమిటీ సమావేశంలో మాట్లాడారు. రైతులకు తమ సొసైటీ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సబ్సిడీలు పొందాలని అన్నారు. సొసైటీ చైర్మన్ సైదులపై హైకోర్టులో వచ్చిన ఉత్తర్వులను అమలు చేసే విధంగా కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. కమిటీ సమావేశం కు ఏడుగురు డైరెక్టర్లు హాజరు కావడంతో కోరం పూర్తి కావడంతో సమావేశంలో నిర్వహించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సీఈవో సయ్యద్ బాషా, డైరెక్టర్లు చందా శ్రీను, పండ్ల శ్రీను, తాళ్లూరి ప్రసాద్, పాయలు కృష్ణ, అనంత ప్రమీల, కాంపాటి గంగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి నెమిల కేదారి 50కిలోల బియ్యం సాయం

రాజాపేట, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రంలోని కొత్త కాలిని లో మరణించిన కోంతం రాజు కుటుంబానికి నెమిల కేదారి 50 కిలోల బియ్యం వారి కుటుంబానికి సాహయం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, ప్రవీణ్, సత్యం, ప్రశాంత్, నాని,భాను,భరతు, గణేష్, అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నేరటి మల్లేష్ యాదవ్



మునుగోడు ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి): బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన మునుగోడు మండల పరిధి సింగారం గ్రామానికి చెందిన నేరటి మల్లేష్ యాదవ్ కు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెరువు వెంకన్న గౌడ్ బుధవారం రోజున నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ కుల గణన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రోడ్లుభవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి,రాష్ట్ర మంత్రి వర్గానికి,శాసన సభ్యులకు అందరికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కులగణన చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధముగా కాంగ్రెస్ పార్టీ మాట నిలుపుకున్నదని, కులగణన పూర్తి చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దేశ వ్యాప్తంగా కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందని,బీసీ లకి చట్ట సభల్లో రిజర్వేషన్లు కూడా కల్పిస్తామని చెప్పడం జరిగిందని,రేపు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలంతా కాంగ్రెస్ పార్టీ కి సంపూర్ణ మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్ సులేమాన్,నాగరాజు, సైదులు,మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి

నిడమనూరు,ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు.బుధవారం నిడమనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి మాట్లాడుతూ ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు .అదేవిధంగా మధ్యాహ్న భోజనం పరిశీలించారు.అదేవిధంగా పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరుకావాలని





సూచించారు.అదేవిధంగా ప్రతి తరగతి విద్యార్థులు చదవడం రాయడం చతుర్విధ ప్రక్రియలు నేర్పాలని సూచించారు. వీరి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,సైదానాయక్ , వెంకన్న, శ్రీదేవి, వెంకట్ రెడ్డి, తదితరులు ,పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

## కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28, ( ప్రజా జ్యోతి ) పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆదర్శ పాఠశాలలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంను తనిఖీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం హిందీ తెలుగు పరీక్షలకు 142 విద్యార్థులకు గాను 140 మంది హాజరయ్యారు ఇద్దరు హాజరు కాలేదు. అలాగే ఆదర్శ పాఠశాలలో 162 మంది విద్యార్థులకు గాను 160 మంది హాజరయ్యారు. ఇద్దరు పరీక్షకు హాజరు కాలేదు.

# తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల హర్షం

## టీ ఎస్ జే ఏ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి నాగబాబు



మునగాల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): ఐజేయూ జాతీయ అధ్యక్షుడు ప్రజాపక్షం ఎడిటర్ కె శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ నియామకం పట్ల టీ ఎస్ జే ఏ నాయకులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీ ఎస్ జే ఏ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి నాగబాబు మాట్లాడుతూ, శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టు ఉద్యమంలో కీలక పాత్ర వహించిన మహోన్నత వ్యక్తి అని నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతారని అన్నారు. అనేకమైన పోరాటాలు చేసి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. జర్నలిస్టులకు ఉన్న సమస్యలను పరిష్కరించి ఇంటి స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇల్లు కట్టించి జర్నలిస్టులకు అండగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డుతో పాటు, హెల్త్ కార్డులను ఇప్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు జీఎస్ రెడ్డి, జేజే సామ్యూల్, బెజవాడ గోవర్ధన్, దస్తగిరి తుమ్మల వెంకటేశ్వర్లు, సోమపంగు గోపి, అనంతుల శ్రీనివాస్, సుంకర సతీష్, తోకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణం భవాని నగర్‌లో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు

కోదాడ టౌన్ ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి) కోదాడ పట్టణం లోని భవాని నగర్ 19వ వార్డు లోని వరసిద్ధి వినాయకుని ఆలయం నిర్మాణం జరిగి నాలుగు వసంతాలు పూర్తిచేసుకోని ఐదవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈరోజు సంకటహర చతుర్థి కావటంతో అంగరంగ వైభవంగా స్వామివారికి నీరాజమంత్ర పుష్పాలు అభిషేకాలు ఈ యొక్క కార్యక్రమం కమిటీ సభ్యుల చేతుల మీదుగా జరగటం వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమాన్ని గుడి చైర్మన్ తుమ్మలపల్లి భాస్కర్ అజంతా ట్రెజర్ నర్సిరెడ్డి కార్యదర్శి ఈ యొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు చెరుకూరి ప్రభాకర్ రావు , క్షత్రియ కృష్ణయ్య , పైడిమరీ వెంకటనారాయణ , వాచేపల్లి శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి ,రమేష్ శ్రీనివాస్ రావు ఎంపీపీ మల్లెల రాణి ,బ్రహ్మయ్య మరియు రమేష్ పబ్బా గీతం భ్రమరాంబ, సూర్యకళ ,విశ్వ జ్యోతి ,వనజ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.







# క్రైస్తవుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తా:

## టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్

హుజూర్ నగర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): క్రైస్తవుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హుజూర్నగర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ తెలిపారు.బుధవారం నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ కమిటీ సమావేశం నియోజకవర్గ ఫెలోషిప్ అధ్యక్షుడు ఉదయ బాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హుజూర్ నగర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ పాల్గొని మాట్లాడుతూ క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ కి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. అదేవిధంగా క్రైస్తవుల సమస్యలను రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం క్రిస్టియన్ సోదరులు అందరూ కృషి చేయాలని కోరారు.అనంతరం క్రిస్టియన్ సోదరులు ఆయన్ని శాలువాతో సన్మానం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ జేఏసీ అధ్యక్షుడు మంద బెంజిమెన్, నియోజకవర్గ ఫెలోషిప్ అధ్యక్షుడు. కె.జె. ఉదయ బాబు, నియోజకవర్గ కోరు కమిటీ పెద్దలు కృపాదానం, గరిడేపల్లి మండల అధ్యక్షుడు మత్తయి, పాలకీడు ఫెలోషిప్ మండల అధ్యక్షుడు జాకోబు, మఠంపల్లి ఫెలోషిప్ మండల అధ్యక్షుడు సతీష్, చింతలపాలెం మండల ఫెలోషిప్అధ్యక్షుడు సత్యానందం, నేరేడుచర్ల ఫెలోషిప్ కోశాధికారి గిద్యోను, జీవన్, జోసఫ్, యోహాను, ఇస్సాకు , లాజరస్, దేవిడ్, ఏడు మండలాల నుండి పాస్టర్లు పాల్గొన్నారు.

# మొదలైన ఇంటర్ పరీక్షలు

## ఒక నిమిషం నిబంధనతో....పరీక్ష రాయలేకపోయినా ముగ్గురు విద్యార్థులు...

మిర్యాలగూడ,ఫిబ్రవరి 28, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగాయి. మిర్యాలగూడ లో ఏడు పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, కే.ఎల్.ఎన్. జూనియర్ కళాశాల,వాగ్దేవి జూనియర్ కళాశాల, సాకేత (కె.ఎల్.ఎన్ బాలికల) కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, టాకా రోడ్డులో గల శ్రీ గౌతమి జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (పాత వాసవి కళాశాల భవనం) పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేయగా ప్రతి పరీక్ష కేంద్రంలో సుమారు 250 నుంచి 300 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో లోని పరీక్ష కేంద్రానికి 340 మంది విద్యార్థులు పరీక్షకు కేటాయించారు." ఒక్క" నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలో అనుమతించమనే ఇంటర్ బోర్డు నిబంధన విద్యార్థులకు శాపంగా మారిందని పలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు.



### ఒక్క నిమిషం ఎఫెక్ట్..వెనుదిరిగిన ముగ్గురు విద్యార్థులు:-

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఒక నిమిషం నిబంధనతో ముగ్గురు విద్యార్థులు "పరీక్ష" రాయలేకపోయారు. ఇంటర్ బోర్డు నిబంధనలతో అధికారులు పరీక్ష



కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించకపోవడంతో విద్యార్థులు ఏడ్చుకుంటూ వెను తిరిగారు. ఒక్క నిమిషం నిబంధనను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే. ఇది ఇలా ఉండగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్లను అమలు చేశారు. అదేవిధంగా పరీక్ష జరిగే సమయంలో పట్టణంలోని అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి వేయించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను అనుమతించకుండా, ప్రతి విద్యార్థి ని తనిఖీ చేసి కేంద్రంలోకి పంపారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు





### మోడల్ సైన్స్ ఫెస్ట్ లాంగ్వేజ్ ప్రదర్శించిన విద్యార్థులు
### 1930లో నోబెల్ బహుమతి అందుకున్న రామన్
### రామన్ ఎఫెక్ట్ ప్రపంచానికి తలమానికం
### ఫిలాసఫికల్ మ్యాగజైన్లో రామన్ వ్యాసాలు

నాంపల్లి,ఫిబ్రవరి,28(ప్రజా జ్యోతి):జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ కవిత,స్థానిక కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిని విజయశ్రీ ఆధ్వర్యంలో సైన్స్ పితామహుడు సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మోడల్ సైన్స్ ఫెస్ట్ నిర్వహించారు.ఇందులో భాగంగా లాంగ్వేజ్ ల్యాబ్ తెలుగు, హిందీ, ఇంగ్లీషు గణితం, సైన్స్ మరియు సోషల్ కు సంబంధించి సబ్జెక్టుల వారిగా బోధనాభ్యాసన కృత్యాలను విద్యార్థులే తయారు చేసి విశ్లేషణాత్మకంగా ప్రదర్శించడం జరిగింది. బోధనభ్యాస కృత్యాల సందర్శనార్థం స్థానిక ప్రాథమిక పాఠశాల పెద్దాపురం విద్యార్థులు ఉపాధ్యాయులు, స్థానిక మాజీ సర్పంచ్ వార్డ్ సభ్యులు మైనార్టీ సెల్ అధ్యక్షుడు రవూఫ్ మియాల పాల్గొని విద్యార్థులను ప్రశంసించారు. కేజీబీవీ పాఠశాల 7వ తరగతి విద్యార్థిని తేజశ్రీ అబ్దుల్ కలాం వేషధారణలో అందరినీ అలరించింది. సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సి.వి రామన్ భౌతిక శాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. సి.వి రామన్ ఇంగ్లాండ్ నుంచి తిరుగోస్తు ఓడల ప్రయాణిస్తున్నప్పుడు ఆకాశం, సముద్రపు నీరు రెండు నీలిరంగులో ఉండడాన్ని ఎంతో ఆసక్తిగా గమనించారు. సముద్రం నీలిరంగుకు కారణం, ఆకాశం నీలి రంగు ప్రతిబింబంగా ఏర్పడటం కాదనీ ,సముద్రం నీటి గుండా కాంతి ప్రవహిస్తున్నప్పుడు కాంతి పరిక్షేపనం చెందడమే ప్రధాన కారణమని ఊహించాడు. ఫిలాసఫికల్ మ్యాగజైన్లో రామన్ ఎన్నో వ్యాసాలు రాశారు. కాంతి వికిరణ సిద్ధాంతాన్ని కనిపెట్టారని, ఇలా ఎన్నో వాటిపైన ప్రయోగాలు చేసినందుకుగాను 1930లో జగత్విఖ్యాతమైన భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతి పొందారనీ విద్యార్థులకు సూచించారు. రాముని పెట్టు ప్రపంచానికి తలమానికమని కొనియాడారు. సి.వి రామన్ ను విద్యార్థులు ఆదర్శవంతంగా తీసుకోవాలని, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లిలో శ్రీ కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు స్థానిక మండల కేంద్రంలో గల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మోడల్ సైన్స్ ఫెస్ట్ ను పిల్లల ప్రదర్శన రీతులను పాల్గొని అభినందించారు. అదేవిధంగా పాఠశాలలు బ్యూటీ అండ్ వెల్నెస్ సంబంధించి కూడా బాగా ఆకట్టుకునేటట్టు కృత్యాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి): విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ అర్)అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్, డవ్ హిల్ స్కూల్లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయడం వలన విద్యార్థుల్లోని ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. పెరుగుతున్న సాంకేతిక విద్యా విధానాలను విద్యార్థులు అర్థం చేసుకొని, సైన్స్ లో ఎన్నో అద్భుతాలు సృష్టించాలని కోరారు. సైన్స్ ఫెయిర్ ఏర్పాటుచేసిన స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా విద్యార్థులు "నేను నా మిర్యాలగూడ" అంటూ నినాదాలు చేస్తూ స్వాగతం పలకడంతో ఎమ్మెల్యే పరవశించిపోయారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిట్లను పరిశీలించారు. అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## డబల్ బెడ్ రూమ్ లోకి దారి ఇవ్వాలి అని ఎమ్మార్వోకి నదిపత్రం అందజేత


మోతె ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి ) బుధ వారం మండల కేంద్రం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు దారిలో అడ్డుగా ఇనుప కంచెలు తొలగించాలని గ్రామస్థులు తహశీల్దార్ కు పిర్యాదు చేశారు సుమారు ముప్పై సంత్సరాలుగా ఇండ్లు నిర్మాణం చేయకుండా ఖాళీగా ఉన్న స్థలాలు ఏ ఒక్కరు ఇంటి నిర్మాణం చేయక పొవడం తో రెవిన్యూ అధికారులు ప్రభుత్వానికి అప్పగించడం తో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు దారులకు వదిలేసినరని అట్టి భూములు అక్రమిస్తున్నరని తెలిపారు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మోతె ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి ) ఎమ్మెల్యే పద్మావతిగా అదరగొట్టిన విధ్యార్థిని తోట భావన స్వపరిపాలన దినోత్సవంను జిల్లా కేంద్రంలోని మోంటిస్సోరి ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రణబోతు రవీందర్ రెడ్డి– సుజిత గార్లు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం వలన విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయుటకు దోహదపడుతుందని తెలిపారు. ఈ స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో తోటి విధ్యార్ధులతో పాల్గొన్న 10వ తరగతి విద్యార్థిని లాల్ తండా మాజీ సర్పంచ్ గౌనిరమణ గోపాల్ మనమరాలు స్థానిక కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్మ పద్మావతి గారిలా తోట భావన చేయగా వీరితో పాటు మిగిలిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులుగా మరియు నాన్ టీచింగ్ సిబ్బందిగా వ్యవహరించారు.

## వెంకట్రామపురం లో నర్సరీ ను సందర్శించిన..జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్



మునగాల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): మునగాలజి మండల పరిధిలోని వెంకట్రామపురం గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, నర్సరీ లను జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి భూపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి సురభి జ్యోతి ,అంగన్వాడి టీచర్ అలివేలు పాల్గొన్నారు.

# దొంగనబోడు వాగు పూడ్చివేత

### ఆందోళన చెందుతున్న వ్యవసాయ రైతులు...
### తక్షణమే వాగును త్రవ్వించాలని అధికారులను వేడుకుంటున్న రైతులు....

మోతె ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి ) తరతరాల నుండి ఉన్న దొంగనబోడు వాగును కొందరు వ్యక్తులు ఆక్రమించి పూడ్చివేశారు. ఈ కాలువ బిక్యతండా పరిధిలోని దుసర్ల సత్యనారాయణ అటవీ క్షేత్రం పక్కనే ఎస్సారెస్పీ కాలువ నుంచి ఈ వాగు ద్వారా బిఖ్యతండ పెద్ద మామిళ్లకుంట చెరువుకి నీళ్లు వస్తాయి. చెరువు కింద దాదాపు 300 ఎకరాలు పంట భూములు సాగుతున్నాయి ఈ దొంగనబోడు కాల్వ నుండి పెద్ద మామిళ్లకుంటకు ఎస్సార్ ఎస్పీ కాలువ నీళ్లు వస్తాయి. దీనిని పూడ్చివేయడంతో ఎస్సారెస్పీ కాలువ చెరువు కింద ఆధారపడి జీవిస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు.చెరువులో నీళ్లు లేక బోర్లు బావు నీరు అడుగంటింది. ఖమ్మం జిల్లాకు చెందిన సంతోష్ అనే వ్యక్తి ఈ కాలువను జెసిబి సాయంతో కాలువను పూర్తిగా పూడ్చుకొని సాగు భూమిలో కలుపు ఉన్నాడని ఈ ప్రాంత రైతుల ఆరోపిస్తున్నారు. ఇతడికి భూమి లాల్ తండాకు చెందిన వ్యక్తి నుండి సంతోష్ విక్రవించాడు. తండకు చెందిన రైతులు ఈ వాగు తరతరాల నుండి ఉండబడిన వాగు ను పుడుచకూడదని పలుమార్లు చెప్పిన మాట వినకుండా మధ్య దళారుల దౌర్జన్యంతోని చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు మధ్య దళారులు ఆయన్ని మీరు ఎవరు ఏం చేయలేరు ఆయనకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఎస్సారెస్పీ కాలువ పూసిన వారి నుండి సంబంధిత అధికారుల కు కూడా ముడుపులు ముట్టినట్లు ఉన్నాయి. ఈ విషయమే తహసిల్దార్ ఫోన్ లో సంప్రదించగా స్పందించలేదు. అ దొంగనబోడు వాగును అక్రమంగా పూడ్చిన వారిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత రైతులు ఎస్సారెస్పీ కాల ద్వారా రైతులు వ్యవసాయ భూమి సాగు చేసుకునేందుకు నీటిని అందించాలని రైతులు వేడుకుంటున్నారు. అలాగే పూడ్చిన కాలువను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు .



